ఎస్.కే.భాష మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర - తిరుపతి : సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎస్ కే భాష మృతి జిల్లా కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటు అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామా నాయుడు జిల్లా కార్యదర్శి పి.మురళి, ఎఐటియు సి సీనియర్ నాయకులు బి.తులసెంద్ర , ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ , సీపీఐ నగర కార్యదర్శి జె విశ్వనాథ్అన్నారు. శనివారం ఉదయం ఆయన అనారోగ్య కారణాల వలన మృతి చెందారని ఆయన మృత దేహాన్ని కీ తిరుపతి పార్టీ నాయకులు ఎర్ర జెండాను ఊరేగింపు తీసుకెళ్ళి కప్పారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ నాయకులుగా ఎస్ కే భాష ఎన్నో సంఘాలను ఏర్పాటు చేసి ప్రధానంగా ఆటో రంగాన్ని అభివృద్ధి చేయడం లో బాగా కృషి చేశాడని కొని యా డారు . కార్మికులకు ఇళ్ల స్థలాల ఏర్పాటు చేయడం లో కూడా చురుకైన పాత్ర పోషించాడని ఎంతో మంది పేదలకు సీపీఐ పార్టీ అండతో ఇంటి స్థలాలు పంచి పెట్టాడని అందులో భాగంగానే లెనిన్ నగర్ , ప్రగతినగర్ ,దేముదుకాలనీలు నిర్మించి పేదల హృదయాల్లో స్థానం సంపాదించు కున్నడని కొనియాడారు . ఆయన మృతి సీపీఐ పార్టీకీ , అటు కుటుంబానికి కూడా తీరనిలోటని అన్నారు . ఆయన మృతికి సంతాపం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో సీపీఐ తిరుపతి పార్టీ నాయకులు ఎం ఆర్ బాబు , ఎన్.డి.రవి ,ఎం రామకృష్ణ, శివా , కె వై రాజ ,బి.నదియా , ఎన్. మంజుల , చిన్నం కాళయ్య, జె . నాగరాజు , సి . రత్నమ్మ , పద్మానాభ రెడ్డి, ఎన్ శ్రీరాములు,సిహెచ్ శివ,ఆర్‌బలరాం,జింక నాగరాజు, మునీ శ్వర్, రామచంద్రయ్య, గోవిందస్వామి, నాగరాజు,ఎపీ బాల, వెంకటేష్, పురుషోత్తం రెడ్డి,మహేంద్ర ,సురేష్, పూర్ణ, ప్రమీల, విజయ, అలివేలమ్మ, హరిత, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ కే భాష మృతికి నారాయణతో పాటు పలువురి సంతాపం:
సీపీఐ నేత ఎస్ కే భాష మృతి సీపీఐ పార్టీ కీ తీరని లోటని సీపీఐ జాతీయ కార్య దర్శి కె.నారాయణ , రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి , ఆంధ్రప్ర దేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య నేడొక ప్రకటనలో సంతాపం తెలిపారు . ఎస్ కే భాష మంచి ప్రజా నాయకుడని , ఏదైన పని అనుకుంటే పట్టుదలగా చేసి విజయం సాధించడంలో ప్రముఖ పాత్ర వహిస్తాడని అన్నారు . ఆయన అకాల మరణం సమాజానికి , సీపీఐ పార్టికి తీరని లోటని ఆయన మృతికి సంతాపం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు .

15 నుండి ఏప్రిల్ 4 వరకు
ఇంటర్మీడియట్ పరీక్షలు

- జిల్లాలో హాజరు కానున్న 58750 విద్యార్థులు
ఏప్రిల్ 3 నుండి ఏప్రిల్ 18 వరకు పదవ తరగతి పరీక్షలు
జిల్లాలో హాజరు కానున్న 28412 విద్యార్థులు
మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లో అనుమతి లేదు : కలెక్టర్
పరీక్షలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు ప్రణాళిక సిద్ధం: ఎస్పీ

విశాలాంధ్ర - తిరుపతి : ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి పరీక్షల నిర్వహణ నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి అమరావతి నుండి వర్చువల్ విధానంలో శుక్రవారం ఉదయం అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పీలతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేయగా, తిరుపతి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ కే. వెంకట రమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తో కలసి కలెక్టరేట్ నుండి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగను న్నాయని అందులో జిల్లాలో 58750 విద్యార్థులు హాజరు కానున్నారని, ఏప్రిల్ 3నుండి ఏప్రిల్ 18 వరకు పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయని అందులో 28412 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, పరీక్షల నిర్వహణ పగడ్బందీగా జరపాలని ప్రాంతీయ ఇంటర్మీడియేట్ అధికారి, జిల్లా విద్యా శాఖాధికారులను ఆదేశించారు.ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షల నిర్వహణ ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఉంటుందని 9 గం. దాటిన తర్వాత విద్యార్థులకు పరీక్షకు అనుమతి ఉండదని, జిల్లా కేంద్రంలోని ఆర్ ఐ ఓ కార్యాలయంలో జిల్లా ఇంటర్మీడియట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అందులో రెవెన్యూ, పోలీసు, విద్యాశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించాలని అన్నారు. పదవ తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 వరకు ఉంటుందనీ, 9.30 గం.లు దాటిన తర్వాత విద్యార్థులకు పరీక్షకు అనుమతి ఉండదని విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటు, ఉదయం పరీక్షా కేంద్రాలకు తగినన్ని బస్సుల సౌకర్యం, పరీక్షా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా సంబందిత శాఖలు చూడాలని అన్నారు. ఎండల దృష్ట్యా త్రాగునీరు, వైద్య ఆరోగ్య శాఖ వారు మెడికల్ కిట్, ఓ ఆర్ ఎస్ ప్యాచెట్ లు పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్ హెచ్ ఓ లు పోలీస్ స్టేషన్ నందు ప్రశ్నాపత్రాలు భద్రత చూడాలని సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలు, జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, తగినన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ఏర్పాటు ఉండాలని ఆదేశించారు. ఇన్విజిలేటర్లు వైద్య సిబ్బంది తో సహా ఎవరికి కూడా మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, బ్లూటూత్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదని పోలీసు సిబ్బంది అధికారులు ముందుగా చెకింగ్ చేయాలని సూచించారు. తగినంత మంది పోలీస్ సిబ్బందిని, మహిళా పోలీసులను పరీక్షల విధులకు నియమి స్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐఓ రమేష్, డి.ఇ.ఓ. శేఖర్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సి అభ్యర్థిగా పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిని గెలిపించండి

- వయ్యాల కృష్ణారెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఎమ్మెల్సి అభ్యర్థిగా పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి ని గెలిపించాలని వయ్యాల కృష్ణారెడ్డి పట్టభద్రులను ఓట్లు అభ్యర్థించారు. శ్రీకాళహస్తి మండలంలోని గుంట కింద పల్లి గ్రామంలో నిర్వహించు తూర్పు రాయలసీమ (ప్రకాశం, నెల్లూరు చిత్తూరు) జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ పట్టణం లోని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రులను తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును బ్యాలెట్ నందు రెండవ వరుసలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఎదురుగా 1 అనే అంకెను వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని వయ్యాల కృష్ణారెడ్డి కోరారు. వైయస్సార్ పార్టీ శ్రేణులతో కలిసి పట్టభద్రులను కోరారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగిన పట్టభద్రుల యొక్క ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి వారికి బ్యాలెట్ నమూనా పత్రాలను అందజేసి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి సృష్టించిన నవరత్నాలను అలాగే ఇంటింటికి చేరిన లబ్ధిని కరపత్రాల ద్వారా అందజేసినటువంటి ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని, అటువంటి వారు నియమించిన అభ్యర్థి శ్యాం ప్రసాద్ రెడ్డిని గెలిపించాలని కోరారు. అలాగే శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనస భ్యులైనటువంటి బియ్యపు మధుసూదన్ రెడ్డి చేస్తున్న సహాయ సహకారాలు మరియు పట్టణాభివృద్ధికి చేపట్టిన అనేక కార్యక్రమాలు మనకందరికీ తెలిసినవేనని, కావున ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి నాయకత్వంలోపార్టీ శ్రేణులు, కార్యకర్తలతో కలిసి ఓటు హక్కు కలిగిన పట్టబద్రులు అన్ని ఇళ్లకు తిరిగి ఓటు వేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బావులూరు అంకయ్య, పూడి మునిరామయ్య, పసలు కృష్ణయ్య, సుధాకర్ రెడ్డి, రవి, తదితర నాయకులు పాల్గొన్నారు.

పిల్లలకు మొబైల్ ఫోన్లు ఇచ్చి వారి విద్యాభ్యాసానికి గండికొట్టొద్దు

గ్రాడ్యుయేషన్ దినోత్సవ వేడుకల్లో బాబావిద్యనికేతన్ స్కూల్ అధినేత రమేష్ బాబు

విశాలాంధ్ర- సత్యవేదు: చదువుకోవాల్సిన పిల్లలకు మొబైల్ ఫోన్లు ఇచ్చి వారి విద్యాభ్యాసానికి గండి కొట్టొద్దని తిరుపతి బాబా విద్యానికేతన్ అధినేత రమేష్ బాబు తల్లిదండ్రులను కోరారు.శనివారం సత్యవేదు శ్రీవిద్య కాన్సెప్ట్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ దినోత్సవ వేడుకలు శ్రీవిద్య కాన్సెప్ట్ స్కూలు అధినేత నాగయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా బాబావిద్యా నికేతన్ అధినేత రమేష్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం సామాజిక పరిస్థితులు దృశ్య తల్లిదండ్రులకు ఉద్యోగ పరంగా ఉన్న బిజీ షెడ్యూల్ వల్ల చదువుకుంటున్న పిల్లలకు మొబైల్ ఫోన్లు చేతికి ఇస్తున్నట్టు చెప్పారు.దీనివల్ల పిల్లలు చదువు పట్ల ఆసక్తి పెంచుకోకపోవడంతో పాటు వారి విద్యాభ్యాసం కుంటుపడుతుందన్నారు.తద్వారా అధిక సమయం మొబైల్ ఫోన్లను పిల్లలు వినియోగించడం వల్ల కంటికి సంబంధిత జబ్బులకు గురయ్య ప్రమాదం లేకపోలేదు అన్నారు.ఈ నేపథ్యంలో చిన్న వయసులోనే కంటి పొరలు దెబ్బతిని అద్దాలు వాడే పరిస్థితి వస్తుందన్నారు.పైగా పిల్లల్లో క్రమశిక్షణ లోపించి వ్యసనాలకు బానిసలయ్యే ప్రమాదం పొంచి ఉంటుందని ఆయన హెచ్చరించారు.అందుకని తల్లిదండ్రులకు ఉద్యోగరీత్యా సమయం లేకపోయినా తప్పనిసరిగా పిల్లల భవిష్యత్తు కోసం వారికి ప్రతిరోజు గంట పాటైన వెచ్చించి విలు వలను నేర్పించాల్సి ఉందన్నారు.పిల్లల బాగోగులు చూడాల్సిందే తల్లిదండ్రుల తర్వాత విద్య నేర్పే గురువు దేనన్నారు.అయితే ప్రస్తుతం పిల్లలను క్రమశిక్షణలో పెట్టాలన్న ఉద్దేశంతో అక్కడక్కడ గురువులు చదువుకుం టున్న విద్యార్థులను మందలించడం జరుగుతుందన్నారు.అయితే తల్లిదండ్రులు కొందరు దీన్ని వ్యతిరేకించే ధోరణి పెరగడం ఆరోగ్యకరము కాదన్నారు తిరుపతి రాజు హైస్కూల్ అధినేత రాజు మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యాభ్యాసం పిల్లలకు ముఖ్యమన్నారు.ఇందుకు శ్రీవిద్య కాన్సెప్ట్ స్కూల్ నిదర్శనంగా నిలుస్తున్నట్టు ఆయన గుర్తు చేశారు. అయితే పిల్లలు క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యాభ్యాసం చేయాలన్న ఆలోచన వారి తల్లిదండ్రుల్లో రావాల్సి ఉందన్నారు.తదనంతరం యూకేజీ పిల్లలందరికీ అండర్ గ్రాడ్యుయేట్ డిప్లమో సర్టిఫికెట్లను శ్రీవిద్య కాన్సెప్ట్ స్కూల్ అధినేత నాగయ్య ముఖ్య అతిథులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల భాగంగా తెలుగు మాతృభాష తదితర అంశాలపై పిల్లలు ప్రదర్శనలు ఆకట్టుకు న్నాయి.అంత మునుపు బాబా విద్యానికేతన్ రమేష్ బాబు, రాజు హై స్కూల్ అధినేత రాజు తదితరులను శ్రీవిద్య కాన్సెప్ట్ స్కూల్ అధినేత నాగయ్య సాలువ కప్పి పూలమాలతో సత్కరించారు.ఈ నేపథ్యంలోనే యూకేజీ పిల్లలు పలువురికి మెడల్స్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో విద్య కాన్సెప్ట్ స్కూల్లో ప్రిన్సిపాల్ రాధా, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులను గుర్తించి వారికి 12 రకాల న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ

విశాలాంధ్ర -తిరుపతి : మండలంలోనిస్ఫూర్తి ఫౌండేషన్ మరియు సీర్డ్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా పెనుమల్లం మరియు పరిసర ప్రాంతాల్లో సాయంత్రపు నడుస్తున్న అక్షర యజ్ఞం స్టడీ సెంటర్లో పెనుమల్లం కేంద్రంలో ఉన్న పేద విద్యార్థులను గుర్తించి వారికి 12 రకాల న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్ డి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి మరుపూరి శేఖర్ మాట్లాడుతూ పెనుమల్లం రావెళ్ళ వారి కండ్రిగ పరిసర ప్రాంతాల్లో పేద విద్యార్థులకు విద్యాభివృద్ధికి నడుపుతున్న విద్యా కేంద్రాల్లో పేద విద్యార్థులను 30 మందిని గుర్తించి వారికి పౌష్టికాహార కిట్లు అందించామని తెలిపారు ఈ కిట్లో 12 రకాలు పౌష్టికాహార పదార్థాలతో కూడిన గోధుమపిండి రాగి పిండి బెల్లం రవ్వ కందిపప్పు ఎండుద్రాక్ష బఠాణి వేరుశనగ ముద్దలు ఎండు ఖర్జూరం బిస్కెట్ ప్యాకెట్లు కోడిగుడ్లు తో కూడిన సంచులు అందించారు ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు పేదరికంతో పౌష్టికాహారంతో తమ పిల్లలకు ఆరోగ్యం మెరుగుపడేలా సహకరించిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో అక్షర యజ్ఞం కోఆర్డినేటర్ తేజోవతి సాయంత్రం బడుల్లో విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్న టీచర్లు లక్ష్మి గీత ప్రశాంతి విజేత తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో శ్రీకాళహస్తి నియోజవర్గ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర -తిరుపతి : మండలంలోని పాత వీరాపురం మాధవమాల నుండి ఏర్పేడు మండలం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో శ్రీకాళహస్తి నియోజవర్గ ఎమ్మెల్సీ ఇంచార్జ్ సత్రవాడ ప్రవీణ్ ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి ముని రంగారెడ్డి మండల ఇంచార్జ్ రెడ్డి చెవిరెడ్డి శివాజీ రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 13వ తేదీన జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కి ప్రథమ ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని, పట్టభద్రుల సమస్యలు తీరాలంటే తెలుగుదేశం బలపరిచిన అభ్యర్థి శ్రీకాంత్ ని బలపరిస్తే పట్టభద్రుల సమస్యలు పరిష్కరిం చుకోవచ్చని కరపత్రాలు అందజేస్తూ ఇంటింటికి తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ధర్మారెడ్డి .రవి ,దొరసామిరెడ్డి, కృష్ణారెడ్డి ,రాజారెడ్డి, శంకర్, మునస్వామి, కే వెంకటేష్, కే. ఆనంద్ ,జడపల్లి మునిశేఖర్, వేలూరు గుణశేఖర్, లీలా మోహన్, గణేష్ రాయల్ ,లోకనాథ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: సోమవారం జరగనున్న ఉపాధ్యాయులు పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగు పోలింగ్ కేంద్రాలను తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణరెడ్డి శనివారం సులూరుపేట లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ కట్టుదిట్టమైన ఏర్పాట్లను ఏర్పాటు చేయాలని ఎక్కడ గొడవలు జరగకుండా గట్టి బందోబస్తు కూడా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సులూరుపేట ఆర్డిఓ చంద్రమౌళి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

17వ తారీకున శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట పట్టణప్రజలు భక్తితో కొలుచుకునే శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానం నందు ఈనెల 17వ తారీఖున శుక్రవారం రాత్రి 7గంటలకు వెంకటేశ్వ రస్వామి కళ్యాణం నిర్వహిస్తున్నామని ఆలయధర్మకర్త కామిరెడ్డి రాజారెడ్డి శనివారం తెలియజేశారు. చంద్ర బాబునాయుడు కాలనీనందు వెలసి ఉన్న ఈఆలయం నందు భక్తుల కోరిక మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే ఈ కళ్యాణమహోత్సవం నిర్వహిస్తున్నట్లు రాజారెడ్డి తెలియజేశారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామివారి కృపాకటాక్షాలను పొందాలని ఆయన కోరారు.

జేఎన్‌టియూ వార్షిక ఆటల పోటీలలో విజయడంకా మోగించిన ఎస్వి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విద్యార్థులు

విశాలాంధ్ర - తిరుపతి : కరకంబాడి మార్గమధ్యంలో ఉన్న ఎస్వి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కు చెందిన విద్యార్థిని ,విద్యార్థులు జేఎన్టీయూ విశ్వవిద్యాలయ పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు గూడూరు ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల క్రీడా ప్రాంగణంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కి చెందిన విద్యార్థులు కబడి ,వాలీబాల్ క్రీడా పోటీలలో విజయ దంకా మోగించారు. బాలుర విభాగంలో కబడి ఆటలలో రన్నర్స్ గా నిలిచి అత్యుత్తమ ప్రతిభ చూపారు .అలాగే బాలికల విభాగంలో వాలీబాల్ పోటీలలో విన్నర్స్ గా గెలుపొందారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి చంద్రశేఖర రావు ,విభాగాధిపతులు, క్రీడా శిక్షకులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యాయామ శిక్షకులు కిషోర్ నాయక్, చెన్నయ్య, పార్వతి, విజయలక్ష్మి ,మోహన్ బాబు విద్యార్థులను శ్రద్ధతో సాధన చేయించి పోటీలలో విజయానికి దోహదపడ్డారని అభినందించారు. క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకుంటే ఆనందంతో పాటు ఆరోగ్యం ,ఫిట్నెస్ మెరుగుపడతాయని చురుగ్గా ఉండగలుగుతారని తెలిపారు. ఇదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు క్రీడా పోటీలలో తగిన విధంగా ప్రోత్సాహం అందజేసి రాష్ట్రస్థాయిలో కూడా రాణించాలని ప్రిన్సిపల్ ఆకాంక్షించారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయులు కిషోర్ నాయక్ మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం తగినంత క్రీడా వసతులు కల్పించడం వల్ల విద్యార్థులు ఈ అపూర్వ విజయాన్ని సాధించగలిగారని అన్నారు. కళాశాల చైర్మన్ గంగిరెడ్డి ,వైస్ చైర్మన్ ప్రకాష్ అంబవరం, ప్రదీప్ అంబవరం పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

గిరిజన పిల్లలు బాగా చదువు కోవాలి:అధ్యక్షులు మునిశేఖర్

విశాలాంధ్ర - తిరుపతి : యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పేడు మండలం కోబాక పంచాయితీ కుప్పాయ కండ్రిగ ఎస్టీ కాలనీ మరియు మోదుగులపాళ్యం పంచాయతీ కుమ్మరిమిట్ట ఎస్టీ కాలనీ లో ఉన్న పిల్లలు,పిల్లల తల్లిదండ్రులతో యువనేస్తం అసోసియేషన్ మండల కో ఆర్డినేటర్ అరుణ సమావేశం అవడం జరిగిందని యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా మునిశేఖర్ మాట్లాడుతూ గిరిజనులు చదువుకోక పోవడం వలనే ఎస్టీ కాలనీ లు అభివృద్ధి చెందడం లేదని తెలిపారు,పిల్లలు బాగా చదువుకుంటేనే ఎస్టీ కాలనీలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. అందులో భాగంగానే ఎస్టీ కాలనీలో ఉన్న ప్రతీ ఇంటికి వెళ్లి పిల్లలను చదివించాలని పెద్ద వారితో అరుణ మాట్లాడడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ మా గిరిజనుల అభివృద్ధి కోసం యువనేస్తం అసోసియేషన్ టీమ్ బాగా కృషి చేస్తున్నారని తెలిపారు, గిరిజనుల పిల్లలు బాగా చదువుకోవాలనే ఉదేశ్యంతో ఎస్టీ కాలనీలో ఉన్న పిల్లలకి సాయంత్రం పూట బడులు నిర్వహించి వారికి విధ్యాసామాగ్రి ని అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో యువనేస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వినోద్ మరియు యువనేస్తం సభ్యులు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడులో రేపు ఎమ్మెల్సీ ఎన్నికలకు పూర్తయిన ఏర్పాట్లు

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేడులో మార్చి 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు అధికారులు పూర్తి చేశారు.ఇందులో భాగంగానే సత్యవేడు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మూడు గదులను పోలింగ్ నిమిత్తం కేటాయించారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి ఏ సెక్షన్ గదిని, 8వ తరగతి ఏ సెక్షన్ గదిని రెండు బూతులు పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ జరగనుండగా,9వ తరగతి ఏ సెక్షన్ గదిని ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పోలింగ్ కోసం అధికారులు ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగింది.ఈ క్రమంలో మార్చి 13వ తేదీన ఉదయం 8 నుంచి సాయంత్రం నాలుగు గంటలకు ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి పోలింగ్ జరుగుతుందని స్థానిక అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, తహసిల్దార్ సుబ్రమణ్యం పేర్కొన్నారు.ఇప్పటికే ఓటు హక్కు ఉన్న పట్టభద్రులకు, ఉపాధ్యాయులందరికీ ఓటు స్లిప్పులను సంబంధిత వీఆర్వోల ద్వారా అందించడం జరిగిందన్నారు.ఎన్నికల నియమావళిని పోటీ చేయుచున్న అభ్యర్థులు,ఏజెంట్లు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎన్నికల అధికారిచే జారీ చేసిన గుర్తింపు కార్డు ఉన్నవారు మాత్రమే పోలింగ్‌స్టేషన్లోకి అనుమతి ఇస్తారన్నారు.ఇంకుపెన్ను,మొబైల్ ఫోన్లు, ఐపాడ్, ట్యాబులు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పోలీస్ స్టేషన్ లోకి తీసుకెళ్లడానికి వీలు లేదన్నారు.కాగా పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి సత్యవేడు మండలంలో 1391 మంది ఓటర్లు ఉండగా, ఉపాధ్యాయులకు సంబంధించి 43 మంది ఓటర్లు ఉన్నట్టు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. వీరంతా మార్చి 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది.

ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు తావివ్వరాదు: కలెక్టర్

పరీక్షల నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు: ఎస్పీ

విశాలాంధ్ర - తిరుపతి : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈనెల మార్చి 15 నుంచి 4ఏప్రిల్ వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో పరీక్షల నిర్వహణకు విధులు కేటాయించబడిన చీఫ్ సూపరింటెండెంట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్, కస్టోడియన్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు తదితర సిబ్బంది, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె వెంకటరమణ రెడ్డి గారు జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డితో కలసి పాల్గొని దిశా నిర్దేశం చేశారు. శనివారం మధ్యాహ్నం స్థానిక ఎస్వీ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనల మేరకు ఉదయం 9 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షలకు అనుమతించరాదని, మొబైల్ ఫోన్లు, బ్లూ టూత్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచీలు, తదితర ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదని తదనుగుణంగా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రంలో ఇన్విజిలేటర్లు, వైద్య, పోలీస్ సిబ్బంది, చీఫ్ సూపర్ సూపరింటెండెంట్ తో సహా ఎవరికి మొబైల్ ఫోన్ అనుమతి లేదని అన్నారు. పరీక్ష గది లో కాకుండా బయట ఉదయం పరీక్ష ప్రారంభం అయిన సమయంలో ఉదయం 9 నుండి 9.30 మధ్య మాత్రమే పరీక్ష విధానంపై ఇంటర్మీడియేట్ బోర్డు వారు సరఫరా చేసిన ఆండ్రాయిడ్ కాని ఫోన్ ద్వారా మాత్రమే చీఫ్ సూపరింటెండెంట్ నిబంధనల మేరకు పై అధికారులతో సంప్రదించుటకు అనుమతి ఉందని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు వాటిని సత్వరమే జిల్లా కేంద్రంలో ప్రాంతీయ ఇంటర్మీడియట్ అధికారి వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని సూచించారు. జిల్లా కంట్రోల్ రూమ్ నందు రెవెన్యూ నుండి డిప్యూటీ తాసిల్దార్, పోలీసు, సంబం ధిత విద్యాశాఖ అధికారులు ఉంటారని కంప్లైంట్ అందిన వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. అన్ని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలలో సిసి కెమెరాల ఏర్పాటుతో జిల్లా కేంద్రం నుండి, రాష్ట్ర కేంద్రం నుండి పరీక్ష సరలిని పరిశీలించడం జరుగుతుందనీ, ఎటువంటి మాల్ ప్రాక్టీస్కు తావివ్వరాదని హెచ్చరించారు. సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ లు, సిబ్బంది, విధులకు హాజరైన అధికారులు ఎలాంటి అలసత్వం ప్రదర్శించినా మాల్ ప్రాక్టీస్కు సహకరించినా క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఏదైనా అవాంఛనీయ సంఘటనలు గుర్తించినచో జిల్లా ప్రాంతీయ ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాలని, పరీక్ష కేంద్రాల బయట ముందుగానే విద్యార్థులను చెక్ చేసి మొబైల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ లేకుండా చూడాలని అందుకు పోలీసు సిబ్బందిని, మహిళా పోలీసులను నియమిస్తున్నామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లు పరీక్షల సమయంలో మూసివేయాలని తెలిపారు. గతంలో మాల్ ప్రాక్టీస్ చేసిన ఆరోపణలు ఉన్న ఇన్విజిలేటర్లను పరీక్షల విధుల నిర్వహణ కేటాయించరాదని తెలిపారు. సమావేశంలో ప్రాంతీయ ఇంటర్మీడియట్ అధికారి రమేష్ అదనపు ఎస్పీ కులశేఖర్ జిల్లా పరీక్షల ఉన్నత స్థాయి కమిటీ సభ్యులు వివిధ కళాశాలల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డిని గెలిపించండి

-వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నేత, ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శనివారం శ్రీకాళహస్తి మండలం టీఎంవీ కండ్రిగలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అక్కడ పట్టభద్రులను కలసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా బాలాజీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలరన్నారు. నిరుద్యోగం పోవాలంటే పట్టభద్రులు అందరూ వైసీపీకి అండగా నిలవాలన్నారు. శ్యాం ప్రసాద్ రెడ్డిని గెలిపిస్తే శాసనమండలిలో పట్టభద్రుల సమస్యలపై చర్చిస్తారని బాలాజీ ప్రసాద్ రెడ్డి చెప్పారు. ఈ విషయాన్ని పట్టభద్రులు గుర్తించి శ్యాం ప్రసాద్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డిని గెలిపించండి



విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : మార్చి 13వ తేదీ జరగనున్న తూర్పు రాయలసీమ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పట్టభద్రులు తమ అమూల్యమైన ఓటును పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డికి వేసి గెలిపించాలని పట్టణంలోని 35 వార్డులో పట్టభద్రులను అభ్యర్థించారు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు 35 వార్డులో ఉన్న పట్టభద్రుల ఉన్న ఇంటింటికి వెళ్లి వారికి బ్యాలెట్ నమూనా పత్రాలను అందజేసి మొదట ప్రాధాన్యత నిచ్చి ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో 35 వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు తిరకాల గిరి గౌడ్ జ్యోతిరెడ్డి మల్లెంబాకం ముని కృష్ణారెడ్డి ,సూర్య గౌడ్, కిషోర్ గౌడ్, నెల్లూరు చిరంజీవి రెడ్డి ,వసంత గౌడ్, పార్థసారథి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 22న తిరుమలలో ఉగాది ఆస్థానం

- రెండు రోజులు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమల శ్రీవారి ఆలయంలో మార్చి 22వ తేదీన శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది ఆస్థానం శాస్త్రోక్తంగా జరుగనుంది.ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ముందుగా ఉదయం 3 గంటలకు సుప్రభాతం, నిర్వహించి అనంతరం శుద్ధి నిర్వహిస్తారు. ఉదయం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి మరియు విష్వక్సేనుల వారికి విశేష సమర్పణ చేస్తారు. ఉదయం 7 నుండి 9 గంటల నడుమ విమాన ప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత శ్రీవారి మూలవిరాట్టుకు మరియు ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపచేస్తారు. అనంతరం పంచాగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలి వద్ద ఆగమ పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు.ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మార్చి 22వ తేదీన శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జితసేవలైన కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవ సేవ లను టిటిడి రద్దు చేసింది .తిరుమల శ్రీవారి ఆలయంలో మార్చి 21న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, మార్చి 22న ఉగాది ఆస్థానం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మార్చి 21, 22వ తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలను టిటిడి రద్దు చేసింది. ఈ కారణంగా మార్చి 20, 21వ తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనా లకు ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా టిటిడి విజ్ఞప్తి చేసింది.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ : ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరినారాయణ

విశాలాంధ్ర -చిత్తూరు: ఈనెల 13 తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగకు సర్వం సిద్ధం చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరి నారాయణ తెలిపారు. శనివారం ఆయన విలేకరుల సమావేశం మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం నెల్లూరుచిత్తూరులో మొత్తం పట్టభద్రుల ఓటర్లు 3,81,181 మంది ఉండగా అందులో పురుషులు. : 2,45,866 మంది, మహిళలు : 1,35,284 మంది, ఇతరులు:31, మంది ఉన్నట్లు పేర్కొన్నారు . వీరి కోసం 453. పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే ఉమ్మడి ప్రకాశం నెల్లూరు-చిత్తూరులో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానానికి 27,694 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు : 16,825మంది, మహిళలు 10,869 మంది, ఉన్నట్లు చెప్పారు వీరి కోసం 170 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈనెల 13న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4:00 వరకు పోలింగ్ కొనసాగుతున్నారు. పోలింగ్ జరిగే అన్ని కేంద్రాల్లో సోమవారం సెలవు దినముగా ప్రకటించామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల తమ ఓటు హక్కును వినియోగించుకొనుటకు అవగాహన నిమిత్తం కు బోర్డ్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ నెల 12 న ఆర్డీవో కార్యాలయంలోఎన్నికల సామాగ్రిని వంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఓటు హక్కు వినియోగించుకునేవారు తప్పనిసరిగా ఏ దైన గుర్తింపు కార్డు తప్పని సరిగా తీసుకు రావాలని, (ఓటర్ ఐడి కార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు,పాస్ పోర్టు, పట్టాదార్ పాస్ పుస్తకం, ప్రభుత్వ ఉద్యోగులు అయితే ఆ శాఖకు సంబంధించిన ఐడి కార్డును) ఏదైన ఒక్కటి గుర్తింపు కార్డు తో వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని తెలిపారు. సమస్యాత్తుగా పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ కెమెరా ఏర్పాటు చేశామని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన చేసుకోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఆదివారం ఉదయం ఆర్డీవో కార్యాలయం వద్ద పోలింగ్ సామాన్య సామాగ్రిని సిబ్బందికి అందజేయడం జరుగుతున్నారు . అదే రోజు సాయంత్రం లోగా తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది ఎన్నికల సామాగ్రితో తరలి వెళ్లాల్సి ఉంటుందన్నారు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద మైక్రో అబ్జర్వ్ కూడా నియమించడం జరిగింది అన్నారు. పోలింగ్ పూర్తిగా అయిన వెంటనే అదే రోజు సాయంత్రం బ్యాలెట్ బాక్స్ లను భారీ బందోబస్తు మధ్య చిత్తూరుకు తరలించడం జరుగుతుందన్నారు .16 న చిత్తూరులోని ఆర్ వి ఎస్ లా కాలేజి నందు ఉపాధ్యాయుల ఓట్ల లెక్కింపు, ఆర్ వి ఎస్ ఇంజనీరింగ్ కాలేజి నందు పట్టభ ద్రుల ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రంలోనికి మీడియాకు అనుమతి లేదని, పోలింగ్ కేంద్రం బయట విజువల్స్ తీసుకోవాలని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో డిఆర్ఓ రాజశేఖర్ ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 13 నజరుగు ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా తూర్పు రాయలసీమ పట్టభద్రులు టీచర్ల ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని బసవరాజ బాలుర ఉన్నత పాఠశాల నందు ఎలక్షన్ బూతులను ఎమ్మార్వో సీతారామ ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా ఆయన శనివారం రోజున ఎలక్షన్ బూతులను సందర్శించి ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించడం జరిగింది ఎన్నికలకు సర్వం సిద్ధంగా ఉన్నామని ఈ ఎలక్షన్కు నాలుగుబూతలు ఏర్పాటు చేయడం జరిగిందని అందు లో మూడు బూతులు పట్టభద్రులకు ఒక బూతు టీచర్లకు కేటాయించడం జరిగిందన్నారు పుంగనూరు అర్బన్ పరిధిలో పట్టబద్రులు 1780 మంది ఓటర్లు రూరల్ పరిధిలో 737 మంది ఓటును వినియోగించుకోవడం జరుగుతుందన్నారు అలాగే టీచర్లు 10 59 మంది ఓటర్లు ఓటును వినియోగించుకోవడం జరుగుతుందన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

సుగుటూరు గంగమ్మ జాతరకు ఆలయం ముస్తాబు

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణ పరిధిలో ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా జరిగే సుగుటూరు గంగమ్మ జాతరకు ఆలయాన్ని జమీందారులు ముస్తాబు చేయించడం జరిగింది ఆలయం ఎదుట ప్రత్యేక ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధి కార్మికులతో ఏర్పాట్లు ముమ్మరంగా చేయడం జరిగింది ఈనెల 14 15 తేదీన రెండు రోజులపాటు సుగుటూరు గంగమ్మ జాతర ఆనవాయితీ మేరకు జాతర జరుగును తొలిత అమ్మవారికి జమీందారు వంశీయులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారిని ఆలయంలోపల భక్తుల సందర్శన కోసం ప్రత్యేక పూజలు నిర్వహించడం కోసం ఏర్పాటు చేయడం జరుగుతుంది అనంతరం మంగళవారం రాత్రి అమ్మవారిని ఊరేగింపు చేసి అడుగున భక్తులు మొక్కులు తీర్చుకునే విధంగా పొట్టేలను నలబలి ఇవ్వడం జరుగుతుంది. అనంతరం అమ్మవారిని తిరిగి అదే రాత్రి అమ్మవారిని ఆలయంలో ఉంచడం జరుగుతుంది ఆలయంలో 15వ తేదీ సాయంత్రం వరకు భక్తుల సందర్శనం కోసం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు మరుసటి దినం అమ్మవారికి జల్లి కార్యక్రమం నిర్వహిస్తారు దీనితో గంగ జాతర ముగియడం జరుగుతుంది.

గ్రాడ్యుయేట్స్ టీచర్లు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అప్రమత్తంగా ఉండాలి

- టిడిపి రాష్ట్ర బీసీ కార్య నిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు టీచర్లు అప్రమత్తంగా ఉండి ఏ ఒక్క ఓటు కూడా రాష్ట్ర ప్రభుత్వాన్నికి పడకుండా బాధ్యతగ ఉండాలని టిడిపి రాష్ట్ర బీసీ కార్య నిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్ పేర్కొన్నారు ఆయన శుక్రవారం రోజు రాత్రి చింతల వీధి కుమ్మర వీధి బజారు వీధి ప్రాంతాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది టీచర్లు పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి గతంలో టిడిపి ప్రభుత్వం పట్టభద్రులకు టీచర్లకు చేసిన సంక్షేమం గురించి వివరించడం జరిగింది వైయస్సార్ పార్టీ ప్రభుత్వం వచ్చినప్పటినుండి పట్టభద్రులపై టీచర్లపై కక్ష సాధింపు చర్యలు కూడా ఇంటింటా వివరించడం జరిగింది 2024 ఎన్నికలకు ఈ ఎన్నికలు రెఫరండంగా భావించి ప్రతి ఒక్కరు మెలగాలని పేర్కొన్నారు ఎమ్మెల్సీ ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రలోభాలకు లొంగకుండా మీ సమస్యలపై శాసనమండలిలో పోరాటం చేసే తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను మీ అమూల్యమైన ప్రాధాన్యత మొదటి ఓటును వేసి గెలిపించాలని కోరడం జరిగింది టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి అధికారం లేనప్పటికీ ఎన్నో విద్యాలయాలను స్థాపించి అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని అలాంటి వ్యక్తికి అధికారం ఇచ్చామంటే మన సమస్యల పట్ల పోరాటం చేయడం జరుగుతుందని తెలిపారు టిడిపి ఎమ్మెల్సీ విజయంతో రాష్ట్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పచ్చని పేర్కొనడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సివిరెడ్డి చంద్రశేఖర్ కిరణ్ హేమాద్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఐదు ఎమ్మెల్సీ ఎన్నికల్లో 500 కోట్లు పంపిణీ

- టిడిపి నేత ఎన్.బి.సుధాకర్ రెడ్డి ఆరోపణ

- అడ్డదారులు తొక్కుతున్న వైకాపా

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్రంలో సోమవారం ఎన్నికలు జరిగే ఐదు ఎమ్మెల్సీ స్థానాలలో వైకాపా అభ్యర్థులు 500 కోట్లు ఖర్చు చేస్తున్నారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, పుంగనూరు పరిశీలకుడు డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి ఆరోపించారు. తూర్పు, పశ్చిమ రాయలసీమ నియోజక వర్గాలలో రెండు పట్టభద్రుల, రెండు ఉపాధ్యాయుల స్థానాలకు, ఉత్తరాంధ్రలో ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. మూడు పట్టభద్రుల నియోజక వర్గాలలో 9.5 లక్షలు, రెండు ఉపాధ్యాయ నియోజక వర్గాలలో 50 వేలు కలిపి పది లక్షల మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వైకాపా నాయకులు ఒక్కో ఓటుకు ఐదు వేల రూపాయల చొప్పున ఇస్తున్నారని ఆయన ఆరోపణ చేశారు. దీనికోసం ఒక్కో పట్టభద్రుల అభ్యర్థి 150 కోట్లు, ఒక్కో ఉపాధ్యాయ అభ్యర్థి 25 కోట్లు కలిపి 500 కోట్లు ఖర్చు చేస్తున్నారని చెప్పారు. ఇంత దారుణం ఇప్పటి వరకు దేశంలో ఎక్కడా చూడలేదని అవేదన వ్యక్తం చేశారు. 10వ తేదీకు ముందే ఉపాధ్యాయులకు గిఫ్ట్ బాక్సుల్లో డబ్బు పంచారని చెప్పారు. శుక్రవారం నుంచి పట్టభద్రులకు డబ్బు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. విశాఖపట్నంలో ఐదు వేల రూపాయలతో పాటు వెయ్యి రూపాయల విలువ చేసే వెండి బిస్కెట్లు కూడా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ విషయం చిత్రీకరించిన వీడియో వైరల్ అయ్యిందని చెప్పారు. తాడిపత్రి మునిసిపాలిటీలో ఓటర్లకు ఆన్లైన్లో పంపిణీ చేస్తున్నారని తెలిపారు. కొన్ని చోట్ల వైకాపా నాయకులు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా పంపుతున్నారని తెలిపారు. ఇవన్నీ అధికారులకు తెలిసినా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మొత్తం ఓటర్లలో 30 శాతం బోగస్ ఓట్లు ఉన్నాయని చెప్పారు. ఎన్నికల రోజు అక్రమ మార్గాల ద్వారా ఓట్లు వేసుకునేందుకు కుట్రలు పన్నుతున్నారని చెప్పారు. పోలీసులు, ఎన్నికల అధికారులను భయపెట్టి లేదా ప్రలోభ పరచి రిగ్గుంగులు, దొంగ ఓట్లు వేసుకోవాలని చూస్తున్నారని చెప్పారు. అయితే టిడిపి నాయకులు, కార్యకర్తలు వైకాపా ఆటలు సాగనివ్వమని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే బోగస్ ఓట్లను గుర్తించి అధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఎన్నికల సమయంలో టిడిపి ఏజంట్లు దొంగ ఓటర్లను పట్టుకుని పోలీసులకు అప్పగిస్తారని అన్నారు. టిడిపి పోటీ చేస్తున్న మూడు పట్టభద్రుల స్థానాలలోను భారీ మెజారిటీతో విజయం సాధిస్తామని సుధాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

కోర్టును ఆశ్రయించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి

విశాలాంధ్ర -చిత్తూరు: ఉమ్మడి ప్రకాశం నెల్లూరు చిత్తూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ వేసిన రాయపాటి జగదీష్ హైకోర్టును ఆశ్రయించారు. నామినేషన్ల పరిశీలనలో తన నామినేషన్ను ఎన్నికలు రిటర్నింగ్ అధికారి తిరస్కరించడంతో దీనిపై కోర్టును ఆశ్రయించినట్లు రాయపాడు జగదీష్ తెలిపారు. తన నామినేషన్ను పరిణంలోకి తీసుకోవాలని కోర్టు ఆదేశించిందని ఆయన విలేకరులకు తెలిపారు. కోర్టు ఉత్తర్వులను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశానని వివరించారు. అయితే ఈ ఉత్తర్వులు కోర్టు ద్వారా తమకు నేరుగా అందితేనే పరిగణలోకి తీసుకుంటామని ఎన్నికల అధికారి తెలిపినట్లు సమాచారం. దీనిపై మరో మారు కోర్టును ఆశ్రయిస్తానని రాయపాటి జగదీష్ శనివారం విలేకరులకు తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ అక్రమాలకు పాల్పడుతుంది

బిజెపిలోకి ఎవరు వచ్చినా స్వాగతిస్తాం : ఏపీ బీజేపీ అధ్యక్షులు సోము వీర్రాజు

విశాలాంధ్ర- చిత్తూరు : ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార వైసిపి ప్రభుత్వం ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు ఏపీ బీజేపీ అధ్యక్షులు సోము వీర్రాజు ఆరోపించారు. శనివారం చిత్తూరులోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు పట్టభద్రుల్లో అధికార పార్టీవైఖరి పై పూర్తిగా వ్యతిరేకత ఉందని దీన్ని దృష్టి ఉంచుకొని వైసిపి ప్రలోభాల పర్వానికి తరలిపోయిందన్నారు ఓటర్లను కొన్ని చోట్ల డబ్బులతో కొనుగోలు చేయడం మరికొన్నిచోట్ల వెండి నాణేలను సైతం ఇస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. ఎంతో గౌరవప్రదమైన పెద్దల సభలో కూడా రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలకు తెర లేపి ఆ సభ గౌరవం తగ్గిస్తుందన్నారు. ఈ విధానం ప్రజాస్వామానికి గొడ్డలి పెట్టన్నారు. అధికార బలంతో అనర్హులను సైతం ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేయడం దారుణమని దీన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. బోగస్ ఓట్ల వ్యవహారంపై ఇదివరకే రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు వివరించారు. వైసిపి పార్టీ నైతిక పతనముతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలని చూస్తుందని దీన్ని ఓటర్లు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి బీజేపీ లో చేరుతారా అన్న ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ బిజెపిలోకి ఎవరు వచ్చినా స్వాగతిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ గెలుపు కోసం అక్రమాలకు పాల్పడుతున్నట్లు మండిపడ్డారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి పలు పథకాలు కింద కోట్లాది రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు. అమరావతి నిర్మాణానికి. రైతుల సంక్షేమానికి. ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించింది కేంద్ర ప్రభుత్వమేనని ఈ విషయాన్ని ప్రజలు కూడా గుర్తించుకోవాల న్నారు . గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రానికి ప్రత్యేక హోదా వద్దని విధులు కావాలని విన్నవిస్తే దానికి అనుగుణంగా కేంద్రం నిధులు కేటాయించినట్లు చెప్పారు . పెద్దల ఎన్నికల్లో కూడా వైసిపి పార్టీ అక్రమాలకు ప్రలో భాలకు పాల్పడడం బాధాకరమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు అన్ని విషయాలను ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర చౌదరి. బిజెపి నేతలు రామచంద్రుడు, కోలా ఆనంద్, చిట్టిబాబు, కొత్తూరు బాబు, రామభద్ర తదితరులు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత ఆశయాలతో ముందుకు వెళ్లాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం: విద్యార్థులు ఉన్నత ఆశయాలతో ముందుకు వెళ్లి లక్ష్యాన్ని చేరుకోవాలని ఎస్.ఐ దస్తగిరి అన్నారు. శనివారం స్థానిక లక్ష్మీన రసింహా కళాశాలలో నిర్వహించిన జూనియర్ కళాశాల మొదటి వార్షికోత్సవానికి ఎస్.ఐ దస్తగిరి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రమ శిక్షణ ఎంతో అవసరమన్నారు. క్రమ శిక్షణ పట్టుదల ఉంటే సాదించినది ఏది లేదని గుర్తుచేశారు. పబ్లిక్ పరీక్షలకు కష్టపడి చదవి ఉత్తమ ఫలితాలతో తల్లిదండ్రులకు పెరు ప్రతి ష్టలు తీసుకు రావాలని పిలుపు నిచ్చారు. అనంతరం కళాశల విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతో ఆకట్టుకుంది. అలాగే పలు అంశాలపై నిర్వహించిన పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎస్.ఐ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ధనంజయరెడ్డి,దిలీప్ కుమార్,పురుషోత్తం,వెంకటేష్. ప్రిన్సిపాల్ కిషోర్ ఏఎస్.ఐ. మునిక్రిష్ణయ్య అధ్యాపకులు తంగవేలు,సుబ్రమణ్యం,విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద పక్కాగా ఏర్పాట్లు: కమిషనర్

విశాలాంధ్ర -చిత్తూరు : తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల శాసనమండలి ఎన్నికలు జరిగే పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తిస్థాయిలో.. పక్కాగా,చేపట్టాలని నగర కమిషనర్ అరుణ నగరపాలక అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం కమిషనర్ నగర పరిధిలోని పిసిఆర్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, బిఎస్ కణ్ణన్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. పోలింగ్ కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, గదులు, మరుగుదొడ్లు శుభ్రం చేయించాలని ఆరోగ్యాధికారిని ఆదేశించారు.. పోలింగ్ కేంద్రాల వద్ద బారికేడ్లు, సామియానాల ఏర్పాటు, లైటింగ్ ఏర్పాట్లు చక్కగా చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు సులభంగా అర్థమయ్యేలా మార్కింగ్ చేయాలని, హెల్ప్ డెస్క్, మొబైల్ పాయింట్లను ఏర్పాటు చేయాలని మేనేజర్, సీఎంఎం లను ఆదేశించారు. రెవెన్యూ అధికారులను సమన్వయం చేసుకొని ఎక్కడ లోపాలు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా.లోకేష్, ఎంఈ ధనలక్ష్మీ, ఏసీపీ రామకృష్ణుడు, డీఈ వెంకట ప్రసాద్, రమణ, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, సీఎంఎం గోపి, శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

యువత పైనే దేశ అభివృద్ధి

విశాలాంధ్ర -చిత్తూరు: యువత పైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందని విజయం విద్యా సంస్థల అధినేత డాక్టర్ తేజ మూర్తి తెలిపారు. శనివారం స్థానిక విజయం బిజినెస్ స్కూల్, విద్యార్థుల ఫ్రెషర్స్ డే మరియు ఓరియెంటేషన్డే ఘనంగా నిర్వహించారు . ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతరం యొక్క ప్రతిభ పైన దేశ అభివృద్ధి ఆధారపడి ఉంది అంటూ దానికివిద్యార్థులు ప్రతి ఒక్కరు వారి వారి ప్రతిభ పాటవంతోఎప్పుడైతే పని చేస్తారోఅపుడేవారు, వారి యొక్క సంస్థ అభివృద్ధి చెందుతుందని తెలియచేసారు. ఈ సందర్భంగాఅకాడమిక్డైరెక్టర్ శైలజామూర్తిమాట్లాడుతూ విద్యార్థులు టైంమానేజ్మెంటుపాటించి అందరు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు అప్పుడే కుటుంబం మరియు దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది అని తెలియ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ మాట్లాడుతూమారుతున్న ప్రస్తుత పరిస్తుతులలో విద్యార్థులు అందరూ శ్రమిస్తే ఏదైనా సాధించవచ్చుఅని తెలిపారు. ఇంకా కళాశాలప్రిన్సిపాల్డా.వి.మురళి కృష్ణ అధ్యాపకులు డా.శేషగిరిరావు, కవిత, జయంత్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంలో కళాశాల విద్యార్థులకువివిధ క్రీడలలోగెలుపొందిన వారికీబహుమతులు ప్రదానంచేశారు.వివిధ రకాల వ్యాపార ప్రదర్శనలను మరియు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.

15న మేజర్ పంచాయతీ ఆధాయ వనరులు బహిరంగ వేలం

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఈ నెల 15వ తేదీ మేజర్ పంచాయతీ కార్వేటినగరంలోని ఆధాయ వనరులకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పంచాయతి ఈవో పీఎస్ మణి తెలిపారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు పంచాయతీ కార్యాలయం ఆవణంలో 2023-24 సంవత్సరం వారపు సంత, దినసరి కూరగాయల మార్కెట్, బస్టాండు - జంతు వధశాలలకు వేలం వేయడం జరుగుతుందని పేర్కొ న్నారు. ఆ శక్త కలిగిన వారు 15వ తేదీ వారపు సంతకు రూ.50 వేలు, దినసరి మార్కెట్కు రూ.10 వేలు, బస్టాండుకు రూ.10 వేలు, జంతు వధశాలకు రూ. 5వేలు ధరావతులు చెల్లించి. వేలం పాటలోపాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఆశక్తి కలిగిన వారు పాల్గొన వచ్చని తెలిపారు.

మంగళంపేటలో ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు ప్రచారం జోరు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి గెలుపు ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ మధు తెలిపారు. పులిచెర్ల మండలం మంగళంపేటలో శనివారం పట్టభద్రులతో కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు ముమ్మర ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వైసీపీ అభ్యర్థి పెర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో పట్టభద్రులు గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగరాజ ప్రసాద్, మండల సచివాలయాల మురవత్ భాష, జిల్లా అధికార ప్రతినిధి రాయల్ మోహన్, ఎస్ఎంసి చైర్మన్ మస్తాన్, మాజీ సర్పంచ్ కలాం, మాజీ కోఆప్షన్ సభ్యులు జాఫర్ హుస్సేన్, కుంచె ప్రభావతమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ లక్ష్మీపతి, వైసిపి నాయకులు రాజు, శ్రీనివాసులు, రెడ్డి దేవ ఆచారి మునిరాజ, మక్బుల్, బషీర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువు పట్ల కృషి, పట్టుదల అవసరం

..చదువు పట్ల విద్యార్థులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం'

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: విద్యార్థులకు చదువు పట్ల కృషి పట్టుదల అవస రమని హెచ్ఎం పోకల తాత య్య అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో శనివారంప్రత్యేక పేరెంట్స్ కమిటీ సమావే శం నిర్వ హించారు. ఈ సందర్భంగా హెచ్ఎం పోకల తాతయ్య మాట్లాడుతూ విద్యార్థు లకు రాబోవు పబ్లిక్ పరీక్షలు కీలకమని , ప్రతి విద్యార్థి పై వారి తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని, సెల్ఫోన్లు, టీవీలు సంబంధించిన వస్తు వులకు పిల్లలు దూరంగా ఉండి మంచి ప్రగతి సాధించడానికి తల్లిదండ్రుల సహకా రం అవసరమని కోరుతూ ప్రస్తుత ప్రపంచంలో విద్యార్థులు నైపుణ్యాలే వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని తెలిపారు . అనంతరం విద్యార్థులు మొదటి సంగ్రణాత్మక మూల్యాంకన పరీక్షలో విద్యార్థులు సాధించినటువంటి ప్రగతిని వారి తల్లిదండ్రులతో చర్చించడం జరిగింది .తదుపరి విద్యార్థుల తల్లి దం డ్రుల సూచనలు, సలహాలను పాటించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్ ఎంసి చైర్మన్ మహమ్మద్ రఫీ, ఉపాధ్యాయులు రాజేంద్ర, వనపర్తి వెంకట సిద్ధులు, వేణుగోపాల్, మోహన్ ,పద్మ వేణి, రహమత్ భాష , కన్నగి, స్నేహ మాలిని, హసీనాబీ, వెంకట రత్నం, దొరస్వామి, కాటయ్య, ప్రకాశ్,మధు సూదన్ రెడ్డి, నాగరాజ ,గంగయ్య, మురళీమోహన్, చలపతి, శివరాజు ,హనీ ఫ్,సైదుల్లా, మోహన్ బాబు, మహమ్మద్ రఫీ, దేవేందర్ నాథ్ రెడ్డి,పుష్పలత, జయలక్ష్మి, హయాత్ బాషా,గుర్రయ్య, అమర్ నాథ్, విమలా విక్టోరియా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా కర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: చిత్తూరు ,నెల్లూరు, ప్రకాశం పట్టభద్రుల స్థానం నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్యాం ప్రసాద్ రెడ్డి ని గెలిపించాలని రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ మురళీధర్ అన్నారు. పులిచెర్ల మండలం పాళెం పంచాయతి తుండు వారి పల్లెలో శనివారం పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ గెలిపించాలని కోరారు .ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరస్వతి వెంకటరమణ, వైసిపి నాయకులు నాదముని రెడ్డి, కోదండ, రమేష్, నాగరాజ , మధు, వినాయకతదితరులు పాల్గొన్నారు.

గంగ జాతరను సజావుగా జరుపుకుందాం: సిఐ

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణ పరిధిలోని నగరి ప్యాలస్ సమీపన జమీందారుల ఆధ్వర్యంలో జరుగు సుగుటూరు గంగమ్మ జాతర సజావుగా జరిగే అంశంపై పుంగనూరు అర్బన్ సీఐ మధుసూదన్ రెడ్డి శనివారం రోజున హిందూ ముస్లిం ఆర్ఎస్ఎస్ పలు వర్గాలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మన ఊరిలో మనం జరుపుకుంటున్న సుగుటూరు గంగమ్మ జాతరను విజయవంతం చేయడానికి ప్రతి వర్గం సహకరించాలని కోరడం జరిగింది అన్ని వర్గాలు భక్తిశ్రద్ధలతో గంగమ్మ జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు అందరు సహకరించినప్పుడే రాష్ట్ర నలుమూల నుండి వచ్చే భక్తులందరికీ అమ్మవారి దర్శన భాగ్యం కల్పించడం జరుగుతుందన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు మోహన్ కుమార్ పోలీస్ సిబ్బంది అన్ని వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అగ్రికల్చర్‌లో డాక్టరేట్ అందుకుంటున్న మోహన్ రెడ్డి

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలో మొట్టమొదటిసారిగా అగ్రికల్చర్లో బెస్ట్‌ఫార్మర్‌గా శనివా రం భారత్ వర్చువల్ యూనివర్సిటీ వారిచే ఉత్తమ ఫార్మర్ అగ్రికల్చర్‌లో డాక్టర్ అవార్డును అందుకున్నారు గత 20 సంవత్సరాలుగా మండలంలో అంతర పంటలు పంటల మార్పిడి సకాలంలో ఏ పంట వేస్తే లాభదాయకంగా ఉంటుందని రైతులకు వివరించేవా రూ కొత్త కొత్త పద్ధతులు నేర్చుకుంటూ మండలంలో మిగతా రైతులకు నేర్పించేవా రూ వ్యవసాయ రసాయనిక ఎరువుల దుకాణం నడుపుతూ అక్కడికి వచ్చే రైతులకు ఏ సమయానికి ఏ పంట వేసుకోవాలి నష్టపోకుండా లాభదాయకంగా ఉండేలా అందరికీ సూచనలు ఇచ్చేవారు వ్యవసాయ అధికారుల ద్వారా గ్రామాల్లో అవగాహన సదస్సు ఏర్పాటుచేసి రైతులు అందుబాటులో ఉండేలా ముందుకు నడిపిస్తూ మండలంలో మంచి పేరు సంపాదించుకున్నారు మండలంలో ఉత్తమ అవార్డు అందుకున్నందుకు రైతులు అభినందనలు తెలిపారు

గొప్ప మైలేరు పండగ



విశాలాంధ్ర - పలమనేరు : రూరల్ మండలంలోని కొలమాసనపల్లి పంచా యతీ పరిధిలోఉన్న నడింకల్లాడు గ్రామంలో శనివారం గొప్ప మైలేరు పం డుగ ఘనంగా జరుగుతున్నది. ఎద్దుల పోటీలను నిర్వహించారు. ఇందులో తమిళనాడు నుంచి అధిక సంఖ్యలో పశువులను తీసుకువచ్చి పోటీలలో వదిలారు. ఈ ఎద్దుల పండుగనుచూడడానికి ప్రజలు చుట్టూ ప్రక్కల ఉన్నగ్రామీణ ప్రాంత ప్రజలు బంధువులు ఈ ఎద్దుల పండగను తిలకించారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బారికేట్ల మాదిగ కట్టెలనుఇటు అటు కట్టి మధ్యలో ఎద్దులనుపరిగెత్తించారు. ఈ పోటీలు తిలకించడానికి అధిక సంఖ్యలో యువకులు చేరుకొని ఆనంద ఉత్సాహాల నడుమ జరుపుకుంటున్నారు.

ఎంఎల్సి ఎన్నికలు జరగనున్న పోలింగ్ కేంద్రాల పరిధిలో 13న సెలవు

నేటి సాయంత్రం 4 గం. నుండి పోలింగ్ దినం మార్చి 13 సాయంత్రం 4 గం. వరకు మద్యం దుకాణాలు మూసివేయాలి
- కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి

విశాలాంధ్ర - తిరుపతి : ప్రకాశం - నెల్లూరు- చిత్తూరుపట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజక వర్గ ఎంఎల్.సి ఎన్నికలను పురస్కరించుకుని తిరుపతి జిల్లాలో పోలింగ్ రోజు అనగా ఈ నెల 13న (సోమవారం) పోలింగ్ జరగనున్న 138 పోలింగ్ స్టేషన్ల పరిధిలోని కార్యాలయాలు, విద్యా సంస్థలకు స్థానిక సెలవు ప్రకటిస్తున్నట్లు మరియు నేటి సాయంత్రం 4 గం. నుండి పోలింగ్ దినం మార్చి 13 సాయంత్రం 4 గం. వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని తిరుపతి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కే. వెంకట రమణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రచారం చివరి రోజు

విశాలాంధ్ర - తిరుపతి : ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రచారం చివరి రోజు 35 42 43 44 డివిజన్ నాయకులు అందరూ కలిసి టీటీడీ కోటర్స్ నందు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ ప్రచారంలో ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థులని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించమని అదే విధంగా రెండవ ప్రాధాన్యత ఓటు పిడిఎఫ్ అభ్యర్థికి వేయమని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది ఈ సందర్భంగా ఓటర్లు స్పందన అద్భుతంగా ఉంది ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి ఆర్ సి మునికృష్ణ యూనిట్ ఇన్చార్జీలు. ఊట్ల సురేంద్ర నాయుడు. ఆర్ పి శ్రీనివాసులు. మహేష్ యాదవ్. డివిజన్ అధ్యక్షులు. ఎస్ వి ఎం శ్రీధర్. శంకర్. జగ్గా. మునిరత్నం నాయుడు. సురేంద్ర. వెంకట్ రెడ్డి. ధర్మారెడ్డి. రాజా. వాణి. సుజాత. జయంతి. పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయలసీమ ఉపాధ్యాయ ఎన్నికలలో
టిడిపి తరపున ఎవ్వరు పోటీ చేయడంలేదు

విశాలాంధ్ర-తిరుపతి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం శాసనమండలి ఎన్నికలలో ప్రకాశం- నెల్లూరు - చిత్తూరు పట్టభద్రుల నియోజకవర్గం నుండి పిడిఎఫ్ అభ్యర్థి సీరియల్ నెంబర్ 21 మీగడ వెంకటేశ్వర రెడ్డికి తెలుగుదేశం పార్టీ కి చెందిన పట్టభద్రులు , మద్దతు దారులు తమ రెండో ప్రాధాన్యత ఓటును వేయాలని , ఆయన పేరు ప్రక్కన 2 అని వేయాలని కోరడమైనది . పిడిఎఫ్ చెందిన వారు , మద్దతు దారులు తమ రెండో ప్రాధాన్యత ఓట్లను తెలుగుదేశం అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కి వేయాలని కోరడమైనది.తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎన్నికలలో టిడిపి తరపున ఎవ్వరు పోటీ చేయడంలేదు కాబట్టి టీడీపీ కి చెందిన , టీడీపీకి మద్దతు ఇచ్చే ఉపాధ్యాయులు ఎపిటిఫ్ , పిడిపి అభ్యర్థులకు మొదటి , రెండో ప్రాధాన్యత ఓట్లు వేయాలని తెలుగుదేశం పార్టీ తరపున కోరడమైనది .

పిడిఎఫ్ ఎమ్మెల్సీఅభ్యర్థులను ఒకటవ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

- అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా నిష్పత్తిపాతంగా సమస్యలపై పోరాడే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి
- సిపిఐ పార్టీ నియోజవర్గ కార్యదర్శి కోదండయ్య పట్టణ కార్యదర్శి వేలన్ భాష

విశాలాంధ్ర - తిరుపతి : ప్రకాశం నెల్లూరు చిత్తూరు జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులైన మీగడ వెంకటేశ్వర్ రెడ్డి, బాబు రెడ్డి గార్లను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి, రాష్ట్రస్థాయిలో ఏర్పడిన అవగాహన సందర్భంగా రెండో ఓటును టిడిపి అభ్యర్థికి వేయండి.ఈ సందర్భంగా సిపిఐ నగరి నియోజవర్గం పార్టీ కార్యదర్శి కోదండ య్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం . ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఉద్యోగుల, కార్మికుల, కష్టజీవుల సమస్యలపై పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు నిరంతరం పోరాడారని అన్నారు. గతంలో మూడుసార్లు పిడిఎఫ్ అభ్యర్థులను పట్టభద్రులు, ఉద్యోగులు, కార్మిక సంఘాలు, మేధావులు గెలిపించారు అని అన్నారు. శాసనమండలిలో వీళు ఉద్యోగులు నిరుద్యోగులు సమస్యలపై, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై తమ గళాన్ని వినిపించారని అన్నారు. మార్చి 13వ తేదీ జరుగుతున్న ఎన్నికలలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కార్మిక వర్గానికి, ఉద్యోగులకి, మేధావులకు, వామపక్ష పార్టీలకు సంబంధించిన అన్ని కార్మిక సంఘాలకు, ప్రజా సంఘాలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం సిపిఐ పార్టీ నాయకులు వేలన్ భాషా బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్తుకు తల్లిదండ్రులు సహకరించాలి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు గౌరీ అధ్యక్షతన జరిగింది. ఉపాధ్యా యులు ఒక్కొక్కరు తల్లిదండ్రులతో మాట్లాడుతూ బిడ్డల భవిష్యత్తు కొరకు ప్రతి తల్లిదండ్రులు విద్యార్థులకు సహకరించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు , పిల్లల భవిష్యత్తు అభివృద్ధి కొరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు, విద్యార్థుల ప్రగతిని విద్యార్థుల తల్లితండ్రులకు చదివి వినిపించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అంది స్తుంటే, మాట వినని విద్యార్థుల గురించి వారి తల్లి తండ్రుల దృష్టికి తేవాల న్నా రు. విద్యార్థులు అందరూ పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులు చూసుకో వాలని కోరారు. పాఠశాల వదిలిన అనంతరం ఇంటికి వచ్చిన విద్యార్థులకు టీవీ లోని సీరియల్స్, జబర్దస్త్, శ్రీదేవి డ్రామా కంపెనీ, వీడియో గేమ్స్ ," ఢీ "కార్యక్ర మాలు చూడకుండా జాగ్రత్త పడాలన్నారు విద్యార్థులకు ఫోన్ ఇవ్వ రాదని వారి తల్లి తండ్రులను కోరారు.విద్యార్థులకు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివేల చూడాలన్నారు, తల్లిదండ్రులు ఇంటి వద్ద హోంవర్క్ ఇవ్వాల న్నారు ఈ సంవత్సరం నేర్చుకున్న విద్యాబాలపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలన్నారు తల్లిదండ్రులు ఆశించినది బిడ్డల వద్ద గమనించాలన్నారు కొన్ని సందర్భాల విద్యార్థులు పాఠశాల తోటి విద్యార్థులతో విసిగించింది గృహాలకు వచ్చినప్పుడు వారి కారణాలను అన్వేషించిబుద్ధిమాటలు చెప్పాలన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

దొంగ ఓటర్లపై కేసులు బనాయించాలి

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి - ర్యాలీ నిర్వహించిన అఖిలపక్ష పార్టీలు

విశాలాంధ్ర - తిరుపతి : మార్చి 13వ తేదీ జరుగుతున్న పట్టభద్రులు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంతంగా నిర్వహించాలని, దొంగ ఓటర్లపై కేసులు బనాయించాలని కోరుతూ నేడు అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ విగ్రహం వరకు సిపిఐ, సిపిఎం, తెలుగుదేశం, కాంగ్రెసు, ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ రాధాకృష్ణ, టిడిపి తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు జి.నరసింహ యాదవ్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు నగేష్ మాట్లాడుతూ తిరు పతిలో అర్హత లేని గ్రాడ్యుయేట్ ఓటర్లు 7000 ఓట్లు ఉన్నాయని, వీటిని అరికట్టాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత లేని వారికి ఓటు హక్కు కల్పించిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బూతులు వారిగా దొంగ ఓటర్లను గుర్తించామని, వారు ఓటు వేయడానికి వస్తే పోలీస్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ను కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు యంత్రాంగాన్ని నియమించాలని అన్నారు. అర్హత కలిగిన ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కందారపు మురళి, టి సుబ్రమణ్యం, ఎస్ జై చంద్ర, పీ మాధవ్, పి సాయి లక్ష్మి, పి హేమలత, కే వేణు,ఆర్.లక్ష్మి, పి బుజ్జి, ఏం జయంతి, ఎం నరేంద్ర, టి రామకృష్ణ, జి బాలాజీ, ఏ రాధాకృష్ణ, ఎండి శ్రీను, ఆర్ మల్లికార్జునరావు, పి.మునిరాజా, టీ.మురళి, రవి, అక్బర్ సిపిఐ నాయకులు జై విశ్వనాథ్, ఎన్. డిరవి, రామకృష్ణ,కేవై రాజా,శివ,రమేష్,మంజుల,రత్నమ్మ పాల్గొన్నారు.

బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దాతృత్వం

క్యాన్సర్ బాధితునికి రూ.30వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజక వర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన దిలీప్, పర్వీన్ దంపతుల కుమారుడు రెహమాన్ కు వైద్య కోసం శనివారం రూ.30వేలు ఆర్థిక సాయం చేశారు. శ్రీకాళహస్తికి చెందిన దిలీప్, పర్వీన్ దంపతుల కుమా రుడు రెహమాన్ కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. రెహమాన్ కు వైద్యం చేయించడానికి ఈ పేద దంపతులకు ఆర్థిక స్థోమత లేదు. దీంతో రెహమాన్ తల్లిదండ్రులు ఊరందూరుకు వెళ్లి తమ సమస్యను దివంగత రాష్ట్ర మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మకు తెలియచేశారు. ఇందుకు స్పందించిన బొజ్జల బృందమ్మ వారికి ఆర్థిక సాయం చేయాలని తన తనయుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి సూచించారు. దీంతో ఆయన రెహమాన్ వైద్యం కోసం రూ.30వేలు అందించారు. ఇందుకు దిలీప్, పర్వీన్ దంపతులు బొజ్జల బృందమ్మ, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు షాకీర్ అలీ, జిలాని, అస్మత్, ఎండి షఫీ ,బషీర్, ఖాదర్ భాషా, కరీం, చాన్ బాషా, మీర్జా తదితరులు పాల్గొన్నారు.

13వరకు శ్రీకాళహస్తిలో 144వ సెక్షన్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణ పరిధిలో ఈ నెల 13వ తేదీ సాయంత్రం 4గంటల వరకు 144వ సెక్షన్ అమల్లో ఉంటుందని పురపాలక సంఘం కమిషనరు బాలాజీ నాయక్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తిరుపతి కలెక్టరు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు. 144వ సెక్షన్ అమల్లో ఉన్నందున పట్టణంలో ప్రజలు గుంపులు గుంపులుగా ఉండకూడదన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడా సభలు, సమావేశాలు నిర్వహించుకూడదన్నారు. ఈ నియమాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజలు ఇది గమనించి సహకరించాలని బాలాజీ నాయక్ కోరారు.

అబాకస్ పోటీలో జిల్లా స్థాయిలో ది స్కూల్‌కు ద్వితీయ స్థానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జిల్లా స్థాయిలో శనివారం తిరుపతిలో జరిగిన వేదిక్ - అబాకస్ గణిత పోటీ పరీక్షలో శ్రీకాళహస్తి పట్టణంలోని ది స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. జిల్లా స్థాయిలో సుమారు నాలుగు వందల మంది పాల్గొన్న ఈ పోటీ పరీక్షలో ది స్కూల్ నుంచి 7 మంది విద్యార్థులు పాల్గొనగా... వారి లో 5వ తరగతి విద్యార్థి మహమ్మద్ ఆయాన్ రెండవ స్థానంలో నిచాడు. ఈ విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విశాల అభినందించారు. భవిష త్తులో ఉన్నత విద్యలో రాణించాలంటే ప్రాథమిక దశ లో గణితంపై మంచి పట్టు ఉండాలన్నారు. ఈ క్రమంలోనే తమ పాఠశా లలో గత కొన్ని సంవత్సరాలుగా వేదిక్ - అబాకస్ మాథ్స్ నందు విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు ఆమె చెప్పారు. విద్యార్థుల ఉన్నత విద్యలో పట్టు కోసం సైన్స్,మాథ్స్ఒలంపియాడ్,వేదిక్-అబాకస్‌లాంటిపాఠ్యాంశాలురోజూవారీతరగతులుగాప్రవేశపెట్టి శిక్షణ ఇస్తున్నామన్నారు.అనంతరం అబాకస్ జిల్లా స్థాయిలోపాల్గొన్నవిద్యార్థులను అభినందిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళలకు అన్ని శాఖలలో సమానమైన హక్కులు కల్పించాలి : వెలుగు సిసి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : మహిళాభివృద్ధి జరగాలంటే అన్ని శాఖలోనూ సరి సమానమైన హక్కులు మహిళలకు కల్పించాలని వెలుగు సిసి మునెయ్య తెలిపారు. హైకోర్ట్, శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి ఆదేశాలమేరకు అంతర్జాతీయ మహిళా వారోత్సవాలో భాగముగా ఆఖరి రోజు శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని మహిళ సమైఖ్య సంఘం కార్యాలయంలో మహిళా హక్కుల పై అవగాహనా కార్యక్రమము నిర్వహించారు. ఆఖరి రోజు కావడంతో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతి ప్రధానం చేశారు. అనంతరం పసుపు కుంకుమ ఇచ్చి మర్యాదలు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాది రాజేశ్వరరావు, వెలుగు సిసి మునె య్య మాట్లాడుతూ మహిళలను సరిసమానమైన హక్కులు కల్పించాలని తెలిపారు. అలాగే వీరికి సమాన వేతన హక్కు, గౌరవ, మర్యాద హక్కు, కార్యాలయంలో వేధింపుల నుంచి రక్షణ హక్కు, గృహ హింసకు వ్యతిరేక హక్కు గోప్యతను కాపాడే హక్కు స్త్రీ గోప్యతను కాపాడే హక్కు, ఉచిత న్యాయ సహాయ హక్కు, వర్చువల్ ఫిర్యాదును ఫైల్ చేసే హక్కు తదితర హక్కుల గురించి వివరించారు. అలాగే మహిళలకు, వృద్ధులకు న్యాయం ఉచితంగా అందిస్తుందని తెలిపారు. మరిఎన్ని సందేహాలు, సలహాల కొరకు 15100 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమములో పారా లీగల్ వాలంటరీ, వెలుగు మహిళా సభ్యులు, మహిళలు, కోర్ట్ సిబంది పాల్గొన్నారు.

ఆన్ లైన్ మోసాలపై యువత అప్రమత్తంగా ఉండాలి: కత్తి రవి

విశాలాంధ్ర- సూళ్లూరుపేట : అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శనివారం సూళ్లూరుపేట భారత కమ్యూని స్టు పార్టీ కార్యాలయంలో యువకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అఖిలభారత యోజన సమైక్య తిరుపతి జిల్లా కార్యదర్శి కత్తి రవి హాజరయ్యారు. యువకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న తరుణంలో అదే రీతిలో ఆన్లైన్ సైబర్ మోసాలు పెరిగిపోతున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కొన్ని ప్రాంతాల్లో సైబర్ నేరగాళ్లు ఆధార్ ద్వారా వేలిముద్రలు క్యాప్చర్ చేసి వారి బ్యాంక్ ఖాతాల్లోని నగదు కాజేస్తున్నారు. ఇలాంటి సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ఉండాలంటే స్మార్ట్ ఫోన్ల వినియోదారులు ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టం లాక్ చేసుకోవడం ద్వారా ఇలాంటి మోసాల నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు. అంతే కాకుండ చెల్లింపులు, ఫేక్ , లోన్ అప్స్ పట్ల యువత అప్ర మత్తంగా ఉండాలని ఆయన కోరారు. పారిశ్రామికంగా చెందుతున్న ఈ సూళ్లూరుపేట ప్రాంతాన్ని అడ్డాగా చేసుకుని కొంతమంది వ్యక్తులు గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల మత్తులో యువతను పెడత్రోవ పట్టిస్తున్నారు, ఇలాంటి వాటికి యువత దూరంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని శిక్షించేందుకు కఠిన చట్టాలను తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ సులూరుపేట నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మోదుగుల వినోద్, పెద్ద గంగిశెట్టి గుణశేఖర్, మనోజ్ మొదలగువారు పాల్గొన్నారు.

మార్చి 13న విద్యార్థుల సక్సెస్ మీట్

- వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచినవారికి అఛీవర్ అవార్డులు

విశాలాంధ్ర - తిరుపతి : టీటీడీ విద్యాసంస్థల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించి అఛీవర్ అవార్డులు ప్రదానం చేసేందుకు మార్చి 13వ తేదీ సాయంత్రం 4 గంటలకు తిరుపతి మహతి ఆడిటోరియంలో స్టూడెంట్స్ సక్సెస్ మీట్ నిర్వహించనున్నారు.టీటీడీ విద్యాసంస్థల్లో అకడమిక్స్, ఎన్.సి.సి, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్, కల్చరల్, కో కరికులర్, కాంపిటీటివ్ ఎగ్జామ్స్, ప్లేస్మెంట్స్ తదితర అంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 240 మంది విద్యార్థిని విద్యార్థులకు ఈ సందర్భంగా మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేస్తారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఇతర విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేందుకు టీటీడీ విద్యాసంస్థలు మొట్టమొదటిసారిగా ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తుండడం విశేషం. టీటీడీ విద్యాశాఖాధికారి డా.ఎం.భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి.

పట్టభద్రుల ఎమ్మెల్సీగా కంచర్ల శ్రీకాంత్ గారిని గెలిపించాలి

-ఐటీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి.గోపీనాథ్

విశాలాంధ్ర- పుత్తూరు టౌన్ : పుత్తూరు మండల పరిధిలోని శనివారం తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా కంచర్ల శ్రీకాంత్‌ని గెలిపించాలని ఐటీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి.గోపీనాథ్ పట్టభద్రులను కలిసి అభ్యర్థించారు పుత్తూరు మున్సి పాలిటీ పరిధిలో 20వ వార్డులోని నెత్తం గ్రామంలో పట్టభద్రులను కలిసి టీడీపీ కి ప్రథమ ప్రాధాన్యత వేయాలని అభ్యర్థించారు. పట్టభద్రుల సమస్యలను శాసన మండలిలో ప్రస్తావించగల సత్తా ఉన్నది తెలుగుదేశం పార్టీకేనని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని, నిరుద్యోగుల సమస్యలు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు శాసనమం డలిలో ప్రస్తావిం చగల సత్తా ఉన్నది తెలుగుదేశం పార్టీకేనని ఓటర్లను వివరించారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంఛార్జ్ ఈశ్వర్ యాదవ్, 20వ వార్డు టీడీపీ అధ్యక్షుడు వినోద్ యాదవ్, తెలుగుదేశం కార్యకర్తలు సురేష్, చిన్నా, రవి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

దాతృత్వం చాటుకున్న సామాను శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ సంఘ సేవకులు, మనసున్న మారాజు సామాను శ్రీధర్ రెడ్డి (ఎస్ ఎస్ ఆర్) మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. సామాను శ్రీధర్ రెడ్డి పెద్ద కుమార్తె శ్రీనిధి రెడ్డి జన్మదినం పురస్కరించుకుని శనివారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా తన అభిమాని ఒకరికి రూ.93 వేలు విలువ చేసే హీరో (హెచ్ఎఫ్ డీలక్స్) బైక్ ప్రదానం చేశారు. అదేవిధంగా పలువురు నిరుపేద విద్యార్థులకు రూ.33 వేలు విలువచేసే నూతన టెక్నాలజీతో కూడిన సైకిళ్లు వితరణ చేశారు. వీరందరూ ఎస్ఎస్ఆర్‌కు కృతజ్ఞతలు తెలియ చేశారు. ఎస్ఎస్ఆర్ దాన గుణాన్ని మెచ్చుకున్నారు. ఇలాంటి సేవాగుణంకలిగిన వ్యక్తిని ఎక్కడా చూడలేదన్నారు. ఇక శ్రీకాళహస్తి పట్టణం ఏయం పుత్తూరు సమీపంలోని ఇసుక దిబ్బ వద్ద నిర్వహిం చునున్న నాగ ప్రతిష్ఠ దైవ కార్యక్రమానికి రూ. 10,116 రూపాయలు విరాళంగా అందజేశారు. వీరు సామాను శ్రీధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేశారు. వీరందరూ శ్రీనిధి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. శ్రీనిధి రెడ్డికి శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆశీస్సులు అన్ని వేళలా ఉండాలని వారు కోరుకున్నారు.

మహిళా విశ్రాంత ఉద్యోగులకు సన్మాన కార్యక్రమాలు

విశాలాంధ్ర - తిరుపతి : ఎల్ఐసిరోడ్‌లోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో శనివారం ఉదయం విశ్రాంత ఉద్యోగుల సంఘం తిరుపతి నగర శాఖ ఆధ్వర్యంలో మహిళా విశ్రాంత ఉద్యోగులకు సన్మాన కార్యక్రమాలు ఘనంగా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నగర శాఖ అధ్యక్షులు కే ఆర్ శంకర్ అధ్యక్షతన నెలవారి సమావేశం జరిగింది. ఈ సమావేశం సందర్భంగా సంఘంలోని మహిళా విశ్రాంత ఉద్యోగులకు శాలువా పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. అధ్యక్షులు కె ఆర్ శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వంలో బహుకాలం సర్వీసు చేసి విశ్రాంతి పొందిన మహిళా ఉద్యోగులను సన్మానించుకోవడం తమకు ఆనందదాయకంగా ఉందని అన్నారు. శంకర్ మాట్లాడుతూ తిరుపతి నగర్ శాఖ సంఘంలోని ఇద్దరు విశ్రాంత ఉద్యోగులు ఇటీవల మరణించినందున మహిళా దినోత్సవం నాడు సన్మాన కార్యక్రమాలు చేపట్టలేదని అనంతర ము రెండవ శనివారము యథావిధిగా జరిగే నెలవారి సమావేశాల సందర్భంగా విశ్రాంత మహిళా ఉద్యోగులను సన్మానించుకోవాలని నిర్ణయించామన్నారు. సమాజానికి విశ్రాంత ఉద్యోగులు స్ఫూర్తి దాయకంగా ఉండాలని పేర్కొన్నారు. సంగం ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీ వెంకటేశం శెట్టి మాట్లాడుతూ 1911లో మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకోవాలని పలు దేశాలు నిర్ణయించాయని ఈ ఏడాది 11వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించు కుంటున్నారని ఉన్నారు పేర్కొన్నారు. సంఘంలోని పలువురు నాయకులు టి.గోపాల్ సిద్దయ్య ,ముని కృష్ణయ్య ,రమణ,భాష, రఘునాథ రెడ్డి,ఏర్రమ రెడ్డి తదితరులు సమాజంలో మహిళల పాత్ర ను,మహిళా శక్తిని కొనియాడారు. సన్మానం పొందిన విశ్రాంత మహిళా ఉద్యోగులు:బివెంకటలక్ష్మి, బి నీరజ, ఏ కస్తూరి ,వీ.వత్సలా ,నవనీతమ్మ ,కేఎన్ భాగ్యలక్ష్మి, టి.జయలక్ష్మి ,ఎస్. మె హరూన్నిబి , వై.ఎస్.ఝాన్సీ రాణి, కె. లలిత ,నిర్మల జయకుమారి ,కళావతి ,అరుణకుమారి, సుగుణ, కృపావరమ్మా బి .పార్వతి ,పిఎస్ మమత,ఎల్ వసంత,రమణకుమారితదితరులు విశ్రాంతమహిళా ఉద్యోగులను సన్మానించు కొన్నారు.

టీడీపీ అభ్యర్థులను గెలిపించండి : గాలి చలపతినాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: ఈ నెల 13న జరుగనున్న శాసనమండలి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు పట్టభద్రులు నియోజకవర్గంలో కంచర్ల శ్రీకాంత్, ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఎల్ సీ రమణారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు కోరారు. ఈ మేరకు ఆయన శనివారం తొట్టంబేడు మండలం బసవయ్యపాళెం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల సమస్యలు తీరాలంటే తెలుగుదేశం బలపరిచిన అభ్యర్థి శ్రీకాంత్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలన్నారు. ఆయన ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీనాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు, న్యాయవాది కమల్ కుమార్, సీనియర్ నాయకులు కోదండరామయ్య, వెంకటరమణ, అనిల్ కుమార్, గోవర్ధన్, మునెయ్య, చెంగయ్య, పట్టాభి, హేమంత్, అరుణ, శాంతి, శ్రీదేవి, రేఖ, జయమ్మ, సుమతి, రేవతి, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలుసాధ్యమే : ఎంఈఓ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : విద్యార్థు లు ప్రణాళిక ప్రకారం కష్టపడి విద్యన భ్యసిస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని శ్రీకాళహస్తి ఎంఈఓ భువనేశ్వరి తెలిపారు. సమగ్ర శిక్ష గుణాత్మక విద్య విభాగం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి గ్రామీణ మండలం పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. పదవ తరగతి చదువు తున్న విద్యార్థుల తల్లిదండ్రులతో ఈ సమావేశం ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులను ఉద్దేశించి ఎంఈఓ పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఏప్రిల్ మూడవ తేదీ నుండి జరగబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించారు. ప్రణాళిక ప్రకారం విద్యార్థులు చదివినప్పుడే అందరూ ఉత్తమ ఫలితాలు సాధిస్తారని తెలిపారు. తల్లిదండ్రులు ఇంటి వద్ద తమ పిల్లలను ప్రోత్సహించి బాగా చదువుకునేలా చేయాలని పలువురు ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులను కోరారు. పాఠశాలలో విద్యార్థులు అడిగిన సందేహాలకు తీర్చేందుకు ఉపాధ్యాయులు అందరూ సిద్ధంగా ఉన్నారని, ఏదైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను ఫోన్ ద్వారా కూడా సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకోవాలని కోరారు. విజయ సాధన పరీక్షల్లో వచ్చిన మార్కులు తల్లిదండ్రులకు తెలిపి విద్యార్థుల ప్రగతిని తెలియజేశారు. చదువులో వెనుక బడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యా యులు కృషి చేస్తు న్నారని తెలిపారు. తొండమనాడు ఎగువీధి, ఊరం దరు, అక్కుర్తి, ముచ్చువోలు, బివి పురం, రాచగున్నేరి, వాంపల్లి, వేడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, సరితా చంద్రశేఖర్, లక్ష్మయ్య, గోపి, రమేష్, గోపాలకృష్ణ, జయకుమారి, గురునాథం, ఆయా పాఠశాలల్లో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి విద్యార్థులకు పరీక్షలంటే భయం లేకుండా కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ చైర్మన్లు సభ్యులు పాల్గొన్నారు.

In The Court of the Vth Additional District Judge: Tirupati
O.S.No. 99/2022
G.Vasudeva Reddy and Others ....Plaintiffs
Vs
M.Krishna Moorthy and Others ...Defendants

NOTICE TO DEFENDANT NO.3
M.Mallikarjuna Rao,
S/o M.Subba Rao, residing at D.No.1-34/2, Thummalagunta, Tirupati Rural Mandal, Tirupati District.

Please take notice that the above Suit i.e., O.S.No. 99/2022 is posted to 31.03.2023 for your appearance. You are therefore directed by the above said Hon'ble Court to attend on **31.03.2023** at 10.30 A.M and represent the matter either in person (or) through your advocate. Failing which the matter will be decided exparte.

By order of the Court
L.Madhusudhan Reddy
Advocate, Tirupati.
Cell: 9848175467

In The Court of the Vth Additional District Judge: Tirupati
I.A.No.497/2022,
O.S.No. 99/2022
G.Vasudeva Reddy and Others ....Petitioners
Vs
M.Krishna Moorthy and Others ...Respondents

NOTICE TO RESPONDENT NO.3
M.Mallikarjuna Rao,
S/o M.Subba Rao, residing at D.No.1-34/2, Thummalagunta, Tirupati Rural Mandal, Tirupati District.

Please take notice that the above petition i.e., I.A.No. 497/2022 in O.S.No.99/2022 is posted to 31.03.2023 for your appearance. You are therefore directed by the above said Hon'ble Court to attend on **31.03.2023** at 10.30 A.M and represent the matter either in person (or) through your advocate. Failing which the matter will be decided exparte.

By order of the Court
L.Madhusudhan Reddy
Advocate, Tirupati.
Cell: 9848175467